# ప్రత్యేక రాష్ట్రం – తెలంగాణ ప్రజల చిరకాల స్వప్న సాకారం

**ప్రత్యేక తెలంగాణ** – భాష ముసుగులో, ఆంధ్రపాలకుల 'సమైక్యతా' భావజాలపు నినాదాల, వలస పాలనలో దోపడి, వంచన, మోసాలకు గురై, అణగారిన ప్రజల ఆక్రందన, ఓ ఆకాంక్ష, చేజారిన అవకాశాన్ని తిరిగి పొందే ప్రయత్నం. 50 ఏళ్ళ ఉద్యమస్ఫూర్తి, దశాబ్దాల పోరాటం, ధృడ సంకల్పం దీని ఆయువుపట్టు.

తెలంగాణ పదం ఉచ్ఛరిస్తేనే నేరంగా పరిగణించే చీకటి రోజుల్నించి బయటపడి, ఆంధ్రుల అవమానపు తెరల్ని చించుకొని కాంతివేగంతో సాగుతున్న ఒక మహోజ్వల ప్రస్థానం.

ఆంధ్ర రాష్ట్ర సంక్షోభంలోంచి పుట్టిన నినాదం 'విశాలాంధ్ర' – (Nehru)

తెలంగాణ తలపై కాలు మోపి అణగదొక్కే ప్రక్రియే ఆంధ్ర వామనుల 'సమైక్య' బాగోతం. 'సంకల్పం'

తెలంగాణకి బూడిద మిగిల్చి, ఆంధ్రులని అందలమెక్కించి ఊరేగించే హ్రస్వదృష్టే 'స్వర్ణాంధ్రప్రదేశ్' – Vision –2020

★ విశాలాంధ్ర గురించి ఎవరేమన్నారు? SRC
★ తెలంగాణ గురించి ఎవరెట్లా అన్నారు? నాయకత్వం
★ వక్రీకరించబడిన చరిత్ర
★ కప్పిపుచ్చిన నిజాలు
★ వాళ్ళవాడెవడెట్లా చచ్చినా 'త్యాగం'
★ మన త్యాగాలైనా 'చావులే'
★ నమ్మించి మోసం చేసిన 'వారి' వైనం
★ ఎదిరించి నిలిచిన 'మన' ధైర్యం
    ★ 1969 – తెలంగాణ ఉనికిని, ప్రత్యేక రాష్ట్ర వాంఛని మహోన్నతంగా చాటిన ఉద్యమం
    ★ 1971 – ప్రవాహానికి ఎదురీది నిల్చిన ప్రజాస్వామ్య ప్రకటనా వెల్లువ
★ ఎన్నిసార్లు, ఎన్నెన్నో సార్లు విదిల్చిన 'రక్షణలు', కాజేసిన 'అవకాశాలు'
★ తెలంగాణని బీడుగా మార్చిన తీరు
★ పార్టీలెట్లా ఏడ్చినా, ప్రజల అంచలంచల విశ్వాసం, మొక్కవోని ధృడసంకల్పం
    ★ ఒరిగింది, పెరిగింది – ఏమొరిగింది? ఏంపెరిగింది?
    ★ తెలంగాణ చిన్న రాష్ట్రమా? చితక ప్రాంతమా?
★ వివిధ జాతుల్ని తన కబంధ హస్తాల్లో నలిపివేసిన 'సోవియట్ యూనియన్'తో ఆంధ్రప్రదేశ్ పోలిక?! USSR ఇప్పుడు ఉందా? రష్యాగా మిగిలిన ప్రాంతం బలహీనం. విడిపోయిన జాతులు 'స్వేచ్ఛా వాయువులు' పీలుస్తున్నాయి.

    తెలంగాణ విడిపోతే రష్యా వలె బలహీనమవుతామనే కదా ఆంధ్రుల భయం
★ తెలంగాణను పునాదుల్లో తొక్కి 'స్వర్ణాంధ్ర' నిర్మించాలనుకుంటే అది ఏ Perverted అభివృద్ధి?

    అభివృద్ధి నిరోధక చర్యకి ప్రగతి రంగు పూస్తే మెరిసేనా? అది వెలియకపోయేనా?

★ ఎవరి భాష వాడికి తల్లి : వారెన్ని రాష్ట్రాల్లో ఉంటేనేమి?

'మనది' (అంటే ఎవరిది) తేనేలూరు భాష ? తెలంగాణ తెలుగు తెలిగే కాదన్న నీదేనా? నీ బుద్ధి మాంద్యపు, మెల్లెకన్ను చూపులు – మాటల్లో, పాటల్లో, ఆటల్లో అన్నింటా పక్షపాతం.

★ ఇన్ని రాష్ట్రాలుగా వెలిసిన 'హిందీ' తల్లి ముక్కలయిందా?

తెలుగు తల్లి ముక్కలవడానికి?

చిన్నవాన్నణగదొక్కే పెద్దవాని క్రూరత్వమేనా 'తెలుగు తెలివి'?

★ తెలంగాణ చిహ్నం – 'బతుకమ్మ'. బతుకు పాట, బతుకు బాట, బతుకు తోట.

★ తెలంగాణ చిహ్నం – 'బతుకమ్మ'. బతుకు పాట, బతుకు బాట, బతుకు తోట.

'ఆంధ్రుల చిహ్నం' – ఎగరేసుకు పోయిన 'పూర్ణకుంభం', మీకు మాత్రమే కావాలనుకునే 'భాండం'

★ దారుణమైన కరువులో సైతం రికార్డు స్థాయిలో ధాన్యం పండించిన ధాన్యాగారమే 'మన రాష్ట్రమ'యితే మరి తెలంగాణలో ఆకలి చావులు, ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో ఉన్నాయన్న విషయం ప్రపంచానికంతటికీ తెలుసునన్న విషయం, నీవనకపోతే వినపడదనా? కనపడదనా?

★ కవుల్లో, కలాల్లో, గళాల్లో కాళోజీ ప్రస్తావన ఉండదేం?

కళాకారుల్లో, క్రీడాకారుల్లో, చలన చపల చిత్రాల్లో, రంగస్థల మస్తకాల్లో తెలంగాణ మెవదేం? (రాజా, రాధారెడ్డి.....)

★ తెలంగాణ ఏర్పడిన నాడే మనకు సర్ణోతవం, వెన్నెలోతవం, మలయమారోతవం, అంబలోతవం, జొన్నరొట్టోతవం, మేడారం జాతరోతవం.

ı బలవంతుడె – బలహీనుడిı మధ్య సమైక్యత ఎవరికి బలం?

ప్రత్యేక రాష్ట్రమంటే విడిపోవడమయితే దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు విడిపోయే ఉన్నారా?

తెలంగాణకి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక సమస్యలున్నాయి

ప్రత్యేక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక రాష్ట్రమే మార్గం

ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయిన ఆంధ్రులు ద్రోహులేనా మరి?

ఇతర రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఉన్న తెలుగు వారు ఎవరి గొడుడు కింద ఉన్నారు.

1973లో 'జై ఆంధ్ర' ఉద్యమం ఏకోవకు చెందింది?

ఒక భాష మాట్లాడే వాళ్ళందరు ఒక జాలి అని ఏ ప్రాతిపదిక మీద అనగలరు? మద్రాసు పట్టణం ఆంధ్రరాష్ట్ర రాజధానిగా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలని ప్రాణత్యాగం చేసిన పొట్టిశ్రీరాములు తెలంగాణ గురించి కనీస ప్రస్తావన చేశారా?

భారతీయులైన తమిళుల్ని ఆంధ్ర నాయకత్వం ఏరకంగా విమర్శలు చేశారో గుర్తు చేసుకోవాలిన అవసరం లేదా? తెలుగు వాళ్ళే సోదరులు – ఇతరులు పరాయివాళ్ళా?